# ప్రతి ఇంటికి నాణ్యమైన వైద్య సేవలే రెడ్ క్రాస్ లక్ష్యం

**"మీ ఇంటికి మీ డాక్టర్" ప్రాజెక్టు అమలు కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల,జూన్29.అక్షర టైమ్స్:-** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "మీ ఇంటికి మీ డాక్టర్" (మొబైల్ మెడికల్ యూనిట్) ప్రాజెక్టు అమలు కమిటీ సమావేశం నంద్యాల కేసీ కెనాల్ కాంపౌండ్‌లోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌లో జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షురాలు మరియు ప్రాజెక్టు అమలు కమిటీ చైర్‌పర్సన్ రాజకుమారి గణియా అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో ప్రాజెక్టు ప్రభావాన్ని అంచనా వేయడంతో పాటు, దాని విస్తరణ, సమర్థవంతమైన అమలు కోసం చేపట్టాల్సిన వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు. ప్రాజెక్టు పురోగతిని సమీక్షించిన జిల్లా కలెక్టర్, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇంటి వద్దకే ఉచిత వైద్య సేవలు, అవసరమైన మందులు అందించడం ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. రికార్డు లిమిటెడ్ సంస్థ వారి సీస్సార్ (కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్) సహకారంతో,ఏపీ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో అమలవుతున్న ఈ కార్యక్రమం ద్వారా 2026 మార్చి 26 నుంచి జూన్ 15 వరకు తొలి మూడు నెలల్లో నంద్యాల బండి ఆత్మకూరు మండలంలో మొత్తం 6,472 మంది రోగులకు వైద్య సేవలు అందించినట్లు, ఆయన రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు..ప్రతి ఇంటికి నాణ్యమైన ఆరోగ్య సేవలు చేరేలా చర్యలు తీసుకుంటూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి రికార్డు ,రెడ్ క్రాస్ సంస్థలు కట్టుబడి పనిచేస్తున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, సెక్రెటరీ వజ్రాల శ్రీకాంత్ రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి, ఫ్యాక్టరీస్ మేనేజర్ నారాయణ రెడ్డి, జీఎం ఇండస్ట్రీస్ మహబూబ్ బాషా, ప్రాజెక్టు వైద్యులు డాక్టర్ కమల్, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ మమతా రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ అరుణకుమారి, రెడ్ క్రాస్ కో ఆప్షన్ నెంబర్ మారుతి కుమార్ నాగ సురేంద్ర జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ బాషా నరసింహామూర్తి యాకూబ్ రెడ్ క్రాస్ ఆర్గాన్ డొనేషన్ కోఆర్డినేటర్ ఆనంద్ గురూజీ, ఇతర సభ్యులు, ప్రాజెక్టు సిబ్బంది మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

# నంద్యాల వైద్యుల సేవలు ప్రశంసనీయం: ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో ఘనంగా వైద్యుల దినోత్సవం**

**వైద్య రంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను: ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**వైద్య వృత్తి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసిన డాక్టర్ రవి కృష్ణ**

**వైద్యుల దినోత్సవ పురస్కారాల ప్రదానం**

**వైద్యుల దినోత్సవ క్రీడా సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతి ప్రదానం**



**నంద్యాల,జూన్29.అక్షర టైమ్స్:-** ఐఎంఏ నంద్యాల ఆధ్వర్యంలో భారతరత్న, స్వాతంత్ర్య సమరయోధుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ బి.సి.రాయ్ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక సూరజ్ గ్రాండ్ హోటల్ సమావేశ మందిరంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్యఅతిథిగా, అతిధిగా ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు,రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ పాల్గొన్నారు.ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. డాక్టర్ బి. సి.రాయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఐఎంఏ వైద్యుల దినోత్సవ పురస్కారాలను డాక్టర్ తారకేశ్వర రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర రెడ్డి, డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ సునీత,నీట్ పి.జి. పరీక్షలో ఉత్తమ ర్యాంక్ సాధించిన డాక్టర్ నెరవాటి గగన్ లకు ఎంపీ అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ వైద్యులు రోగి ప్రాణాలు కాపాడడానికి శాయ శక్తుల ప్రయత్నం చేస్తారని, వైద్యో నారాయణో హరి గా భారత సంస్కృతిలో చెప్పారన్నారు. నంద్యాల వైద్యులు సేవా దృక్పథంతో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఐఎంఏ భవన నిర్మాణానికి వైద్యురాలిగా సహకారం అందజేస్తామన్నారు. రాష్ట్ర వైద్యుల రక్షణ చట్టం సవరించడం, కేంద్ర వైద్యుల రక్షణ చట్టం కోసం, ఏక గవాక్ష విధానంలో ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సరళీకృతం చేయడానికి, వైద్యులు, వైద్య సిబ్బందిపై కేసులు నమోదు చేసే సమయంలో పాటించవలసిన నిర్దిష్ట నిబంధనావళి రూపొందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ దేశంలో 1928లో ప్రారంభించబడిందని ఇప్పుడు 35 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలలో 1750 బ్రాంచీలలో నాలుగు లక్షల మంది సభ్యులతో ప్రపంచంలో అతిపెద్ద వృత్తి స్వచ్ఛంద సంస్థ ఐఎంఏ అని అన్నారు.దేశంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి కృషి చేస్తున్నదని చెప్పారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 100 బ్రాంచ్ లలో ఇరవై మూడు వేల మంది ఐఎంఏ సభ్యులు అటు ప్రభుత్వ రంగంలో, ప్రైవేటు రంగంలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని, వైద్య రంగం ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ఎంపీ డాక్టర్ పై రెడ్డి శబరిని నంద్యాల వైద్యులు ఘనంగా సత్కరించి అభినందించారు.జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యులకు,వైద్యుల కుటుంబ సభ్యులకు నిర్వహించిన వివిధ క్రీడా, సంస్కృతిక పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్, ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు,డాక్టర్ మధుసూదన రావు, ఐఎంఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ అనిల్ కుమార్,నంద్యాల శాఖ మహిళా విభాగ నాయకులు డాక్టర్ నర్మద ,డాక్టర్ నాగమణి, డాక్టర్ హరిత ,డాక్టర్ సునీత, డాక్టర్ లలిత, డాక్టర్ ఆరిఫా బాను అధిక సంఖ్యలో వైద్యులు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే

# నాలక్ష్యం ఎమ్మెల్యే పార్థసారథి



**ఆదోని,జూన్29.అక్షర టైమ్స్:-** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి వేగవంతమైన పరిష్కారం చూపాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న "ప్రజల కోసం... మీ పార్థసారథి" కార్యక్రమంలో భాగంగా ఆదోని పట్టణంలోని భావజీపేట ప్రాంతంలో ఎమ్మెల్యే డా. పీవీ పార్థసారథి వాల్మీకి సోమవారం ఇంటింటికీ తిరిగి ప్రజలను కలుసుకుని వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మహిళలకు అవసరమైన సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, రోడ్ల నిర్మాణం, తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు, అలాగే ఇంటి పట్టాలు లేని కుటుంబాలకు కూడా ఇంటి నీటి కొళాయి కనెక్షన్లు కల్పించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల వినతులపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డా. పార్థసారథి సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి, సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించేలా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఇంజినీరింగ్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు తిమ్మప్ప, బీజేపీ మాజీ కౌన్సిలర్ సురేష్, ముని, రామాంజి, జనసేన నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సంస్కృతికి ప్రత్యేకంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు



పాండవగల్ గ్రామంలో కాడి ఎద్దులకు పూజలు నిర్వహించిన రైతుసోదరులు



బల్లెకల్ గ్రామంలో ఎద్దులు గామ చావడిలోకి పరిగెస్తున్న దృశ్యం ఫోటో



పెద్ద తుంబళంలో గ్రామ దేవతలకు కుంభాలతో మొక్కలు తీర్చుకున్న భక్తులు దృశ్యం

**పల్లె సంస్కృతి వైభవాన్ని చాటిన ఎరువాక వేడుకలు..**

**మంచి వర్షాలు కురవాలని రైతులు ప్రత్యేక పూజలు జరిపారు**

**ఆదోని,జూన్29.అక్షర టైమ్స్:-** పౌర్ణమి పండుగను రైతులు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహల మధ్య నిర్వహించారు. జేష్ట మాస పౌర్ణమి రోజున జరుపుకునే ఈ పండగలో రైతులు తమ నా గుళ్ళు, వ్యవసాయ పనిముట్లు, ఎద్దులను శుభ్రపరచి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని పూజలు చేశారు. గ్రామాల్లో రైతు కుటుంబాలు సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి, ఎద్దులకు రంగులు వేసి పూలదండలు అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామచావిడి వరకు ఎద్దులను పరిగెత్తించి ఇందులో ముందు వచ్చిన ఎద్దులను ఊరేగింపుగా నిర్వహిస్తారు.

**పెద్ద తుంబళం గ్రామం భక్తిశ్రద్ధలతో ఎరువాక పౌర్ణమి పండుగ**

గ్రామంలో ఏరువాక పౌర్ణమి పండుగ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలో గ్రామ దేవతలకు కుంభాలతో నైవేద్యాలు సమర్పించుకున్నారు. రైతు సోదరులు తమ ఎద్దులకు శుభ్రంగా స్నానాలు చేయించి రంగురంగుల కలర్లతో అలంకరించి పూలదండలతో అలంకరణ చేసి తమ ఇళ్లల్లో పూజలు నిర్వహించుకున్నారు.

**రైతు జీవనాధారమైన ఎద్దులకు సశీప్రదాయ బద్ధంగా పూజల నిర్వహించిన రైతన్నలు**

పాండవగల గ్రామం లో ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతు సోదరులు సాంప్రదాయ బద్ధంగా కాడి ఎద్దులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి ఎద్దులకు శుభ్రంగా స్నానాలు చేయించి, రంగురంగుల కలర్లు వేసి, పూలదండలతో అందంగా అలంకరించారు అనంతరం కుంకుమ, పసుపుతో పూజలుచేసి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులు తమ పొలాల్లో వేసిన పంటలు సమృద్ధిగా పండాలని, సకాలంలో వర్షాలు కురవాలని గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని భగవంతుని ప్రార్థించారు. వ్యవసాయంలో ఎద్దులు పాత్ర ఎంతో కీలకమని, వాటిని దైవ స్వరూపంగా భావించి ప్రతి ఏడాది ఈ పూజలు నిర్వహించడం ఆనవాయితీ అని గ్రామ పెద్దలు తెలిపారు .

**ఎద్దులు గ్రామచావిడిలోకి వెళ్తే పాడిపంటలు సమృద్ధిగా పడతావని రైతల విశ్వా సం**

బల్లెకల్ గ్రామం లో ఏరువాక పౌర్ణమి పండుగ సందర్భంగా బల్లెకల్ గ్రామంలో రైతులు సాంప్రదాయబద్ధంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నుంచే తమ ఎద్దులకు శుభ్రంగా స్నానాలు చేయించి, రంగురంగుల రంగులు వేసి, పూలదండలు, గజ్జలగంటలతో అందంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి పంటలు సమృద్ధిగా పండాలని దేవుని ప్రార్థించారు. పూజలు పూర్తయ్యాక గ్రామ ఆనవాయితి ప్రకారం ఎద్దులను గ్రామ చావిడి వైపు ఉత్సాహంగా పరిగెత్తించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఎద్దులను పరుగు తీలికిసూ హర్షధ్వానాల చేశారు. ఏరువాక పౌర్ణమి రోజున ఎద్దులు సక్రమంగా గ్రామ చారులోకి ప్రవేశిస్తే ఆ ఏడాది గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండుతాయని రైతులకు సుభిక్షం చేకూరుతుందని నమ్మకం.

# స్టేట్ బ్యాంక్ లో సిబ్బంది కొరతతో అవస్థలు పడుతున్నా ఖాతాదారులు




**బ్రహ్మంగారిమఠం,జూన్29.అక్షర టైమ్స్:-** బ్రహ్మంగారిమఠం మండల కేంద్రం లోని వున్నటువంటి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సిబ్బంది కొరతతో ఖాతాదారులు అవస్థలు పడుతున్నారు. ముందుగా వున్న ఇద్దరు కర్ల్కు లు పదోన్నతి పొంది మరొక చోటుకు వెళ్లిపోయారు. ఒక పీల్డ్ ఆఫీసర్ బదిలీ అయ్యారు. ఖాతాదారులు ఎక్కువగా వున్నందు వలన సిబ్బంది తక్కువగా ఉండడం వలన బంగారు తనఖా పెట్టి వ్యవసాయ పనుల కు రుణం తీసుకొనే వాళ్లకు, వ్యవసాయ పాసుపుస్తకశీ పెట్టి తనఖా పెట్టి రుణం తీసుకోవాలన్న బ్యాంక్ లో పనులు కాక చంటి పిల్లలను తీసుకువచ్చే మహిళలకు గంటల గంటలు ఆలస్యంగా అవుతుండడం ఒక పని మీద వస్తే ఆ పని కాకపోవడంతో ఖాతాదారులు విసుగు చెందుతున్నారు. ఇక నైనా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజ్మెంట్ చొరవ చూపి బ్రహ్మంగారిమఠం బ్రాంచ్ కు సిబ్బంది పంపిస్తారని ఖాతాదారులు ప్రజల కు మెరుగైన సేవలు అందిస్తారని కోరుతున్నారు.

# సూర్యనారాయణ రెడ్డిని కలసిన బిటెక్ రవి





**బద్వేల్,జూన్29.అక్షర టైమ్స్:-** పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బి.టెక్ రవి) ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ని బద్వేల్ లోని ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఉమ్మడి కడప జిల్లాలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలు, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన పార్టీ కార్యాచరణపై ఇరువురు నాయకులు సానుకూలంగా చర్చించారు. అదేవిధంగా, ప్రజా జీవితంలో తనకు ఎదురైన అనుభవాలు, రాజకీయ ప్రయాణంలో నేర్చుకున్న పాఠాలు, ప్రజలతో మమేకమై పనిచేయాల్సిన విధానం, పార్టీ బలోపేతానికి అనుసరించాల్సిన వ్యూహాల గురించి శ్రీ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డితో వివరంగా పంచుకున్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సేవాభావంతో పనిచేయాలని సూచించారు.ఈ మర్యాదపూర్వక భేటీ ఆత్మీయ వాతావరణంలో జరిగింది. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మరింత చేరువ కావాలని, పార్టీ అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఇరువురు నాయకులు ఆకాంక్షించారు.

# జల్ జీవన్ మిషన్ పనులు త్వరగా పూర్తి చేయాలి

**ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం**

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**



**వేంపల్లె, జూన్ 29 .అక్షర టైమ్స్:-** ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జల్ జీవన్ మిషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ కోరారు. సోమవారం స్థానిక పట్టణంలో గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో రూ.480 కోట్ల వ్యయంతో 600 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రజలకు ఇంటి వద్దకే స్వచ్ఛమైన తాగునీరు అందుతూ జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని అన్నారు. గతంలో తాగునీటి కోసం మహిళలు, చిన్నారులు ఇబ్బందులు పడేవారని, ప్రస్తుతం పైపుల ద్వారా ఇంటి ముంగిటకే నీరు అందే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రతి అర్హత కుటుంబానికి తాగునీటి కనెక్షన్ అందేలా పనులను వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని కోరారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత, అభివృద్ధికి జల్ జీవన్ మిషన్ కీలకమైన కార్యక్రమమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబోయిన రవి యాదవ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు ముద్ది శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భాగవత సప్తాహంలో పాల్గొన్న తులసిరెడ్డి



**వేంపల్లె,జూన్29.అక్షర టైమ్స్:-** వీరపునాయునిపల్లి మండలం, సంగాలపల్లె గ్రామంలోని శివకృష్ణ గోశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న భాగవత సప్తాహ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, రైల్వే కాంట్రాక్టర్ కుమ్మితి సుబ్బరామిరెడ్డి, ఆయన సతీమణి పద్మావతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పులివెందుల భాగవత భక్త సమాజం, శివకృష్ణ గోశాల వ్యవస్థాపకులు కల్లూరి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి జూలై 1 వరకు భాగవత సప్తాహం కొనసాగుతోంది. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ ఆధునిక మానవుడు సౌకర్యాలు ఉన్నప్పటికీ అశాంతితో జీవిస్తున్నాడని, భాగవత సప్తాహం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మనసుకు ప్రశాంతతను అందిస్తాయని అన్నారు. రామాయణం, మహాభారతం, మహాభాగవతం భారతీయ సంస్కృతికి ప్రతీకలని పేర్కొన్నారు. భాగవతం మోక్ష శాస్త్రమని, శ్రీమన్నారాయణుని దశావతారాల లీలావైభవమే మహాభాగవతమని తెలిపారు. వ్యాస మహర్షి సంస్కృతంలో రచించిన మహాభాగవతాన్ని బమ్మెర పోతనామాత్యులు తెలుగులో ఆంధ్రీకరించారని వివరించారు. శివకృష్ణ గోశాలలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కల్లూరి రాజశేఖర్ రెడ్డి, పులివెందుల భాగవత భక్త సమాజాన్ని తులసిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో చిన్న శివారెడ్డి, గొందిపల్లి నారాయణరెడ్డి, రామసుబ్బారెడ్డి, యాగంటి బాలకృష్ణారెడ్డి, ప్రకాష్ రెడ్డి, రంగనాథ్, గంగిరెడ్డి, నీలకంఠారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ నియోజకవర్గం రైతాంగానికి ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు : నారిశెట్టి సుప్రజ




**పోరుమామిళ్ల,జూన్29.అక్షర టైమ్స్:-** తొలకరి జల్లులతో భూమాత పరవశించి, రైతు ఆశలకు కొత్త ఊపిరి పోసే పవిత్ర పర్వదినమే ఏరువాక పౌర్ణమి.మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన ఈ శుభదినాన నాగలికి పూజలు చేసి, భూమాతను ఆరాధిస్తూ కొత్త వ్యవసాయ పనులకు శ్రీకారం చుడతారు. అన్నదాత చెమట చుక్కలే దేశ సౌభాగ్యానికి, ఆర్థిక ప్రగతికి నిజమైన పునాది. ఈ ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతు సోదరులందరికీ పండుగ శుభాకాంక్షలు. ప్రతి పొలం పచ్చని పంటలతో కళకళలాడాలని, ప్రతి రైతు కుటుంబం ఆనందం, ఐశ్వర్యం, సిరిసంపదలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## జీవిరెడ్డిని కలిసిన టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి



**వేంపల్లె,జూన్29.అక్షర టైమ్స్:-** ఏపీ మాజీ ఫైబర్ నెట్ చైర్మన్, ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, సీనియర్ న్యాయవాది జీవిరెడ్డిని టీఎన్ఎస్ఎఫ్ కడప జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సామాజిక, రాజకీయ అంశాలపై ఇరువురు చర్చించారు. అలాగే భవిష్యత్ రాజకీయ ప్రస్థానం, యువత పాత్ర వంటి పలు అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం చర్చిస్తూ ముందుకు సాగాలని ఈ సందర్భంగా ప్రస్తావించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ

**రైతన్న చిరునవ్వే తమ లక్ష్యం**

**టిడిపి మండల పరిశీలకులు రఘునాథ్ రెడ్డి**





**వేంపల్లె,జూన్29.అక్షర టైమ్స్:-** మండలంలోని బక్కన్నగారిపల్లె, కత్తులూరు గ్రామాలలో జాతీయ ఆహార నూనె గింజల మిషన్ (ఎన్ఎంఈఓ-ఓఎస్) పథకం ఆధ్వర్యంలో రైతులకు వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి మండల పరిశీలకులు రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ నాణ్యమైన విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రైతన్న చిరునవ్వే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు, నామా వేమకుమార్, టౌన్ క్లస్టర్ ఇంచార్జ్ మహమ్మద్, సుధాకర్ రెడ్డి, జబిబుల్లా, రాజా నాయక్, గణేష్ నాయక్, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నీలాపురం గ్రామ విద్యార్థిని మలిరెడ్డి శాలిని శ్రీకాకుళం త్రిబుల్ ఐటీ కి ఎంపిక

**శాలిని త్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం**

**పట్ల గ్రామస్తులు, బంధువులు అభినందనలు తెలిపారు**




**దువ్వూరు,జూన్29.అక్షర టైమ్స్:-** కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం దువ్వూరు మండల పరిధిలోని నీలాపురం గ్రామానికి చెందిన మలిరెడ్డి సుదర్శన్ రెడ్డి కుమార్తె అయినటువంటి మలిరెడ్డి శాలిని శ్రీకాకుళం త్రిబుల్ ఐటీ కాలేజీకి ఎంపిక కావడం జరిగింది. ఈ అమ్మాయి పదవ తరగతిలో గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ తిరుపతిలో చదివింది. పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపి 600 గాను 569 మార్కులు సాధించింది. తిరుపతి గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ నందు పదవ తరగతి ఫలితాల్లో రెండవ స్థానంలో నిలిచింది. ఇప్పుడు త్రిబుల్ ఐటీ ప్రవేశాలలో జనరల్ ఈడబ్ల్యూఎస్ కేటగిరీ కింద శ్రీకాకుళం త్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం జరిగింది. ఈ ఎంపిక పట్ల శాలిని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలోని పెద్దలు మరియు గ్రామస్తులు ఇంకా ఉన్నత చదువులు చదివి మంచి స్థాయిలో స్థిరపడాలని కోరుకుంటూ హర్షం వ్యక్తం చేశారు. బంధువులు తదితరులు అభినందనలు తెలిపారు.

## వేసవి ప్రయాణికులకు ఊరట వివిధ ప్రాంతాల మధ్య స్పెషల్ ట్రైన్స్!



ఈ వేసవిలో ప్రత్యేక రైళ్లను నడుపుతోంది రైల్వే. ఈ ప్రత్యేక రైళ్లలో ప్రయాణికుల సౌకర్యార్థం 2ఏసీ, 3ఏసీ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు అందుబాటులో ఉంటాయి. మీ ప్రయాణాన్ని ముందుగానే ప్లాన్ చేసుకుని టిక్కెట్లు రిజర్వ్ చేసుకోవాల్సిందిగా రైల్వే శాఖ సూచించింది.. వివిధ ప్రాంతాల మధ్య 'సమ్మర్ వీక్లీ స్పెషల్' రైళ్లువేసవి కాలంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే పలు గమ్యస్థానాల మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటించింది. ఈ రైళ్లు ఏప్రిల్ నెలలో అందుబాటులో ఉంటాయి. ఈ సమ్మర్ సీజన్‌లో ప్రత్యేక రైళ్ల వల్ల ప్రయాణికులకు ఎంతో ఉపశమనం కలిగించనున్నాయి.

డ్రైవర్ల ఆటో, ట్యాక్సీ లైసెన్స్‌ల రద్దు.. ఆ ప్రభుత్వం కీలక నిర్ణయం.. అసలు మ్యాటర్ ఇదే!

ముఖ్యమైన రైళ్ల వివరాలు:

1. చెన్నై సెంట్రల్ సంత్రాగచ్చి  చెన్నై బీచ్: ఏప్రిల్ 16న (గురువారం) ఉదయం 06.55 గంటలకు చెన్నై సెంట్రల్‌లో బయలుదేరి, మరుసటి రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు సంత్రాగచ్చి చేరుకుంటుంది.

రైలు నం. 06068: ఏప్రిల్ 17న (శుక్రవారం) మధ్యాహ్నం 14.50 గంటలకు సంత్రాగచ్చిలో బయలుదేరి, శనివారం సాయంత్రం 18.30 గంటలకు చెన్నై బీచ్ చేరుకుంటుంది.

స్టాపింగ్స్: విజయవాడ, రాజమండ్రి, నెల్లూరు, గుడూరు, ఒంగోలు, దువ్వాడ, విజయనగరం వంటి ముఖ్య ప్రాంతాల్లో ఈ రైళ్లు ఆగుతాయి.

2. సహర్సా యశ్వంత్‌పూర్ సహర్సా: రైలు నం. 05551 ఏప్రిల్ 16 నుండి 30 వరకు ప్రతి గురువారం రాత్రి 20.25 గంటలకు బయలుదేరుతుంది. రైలు నం. 05552: ఏప్రిల్ 19 నుండి మే 3 వరకు ప్రతి ఆదివారం ఉదయం 07.00 గంటలకు యశ్వంత్‌పూర్‌లో బయలుదేరుతుంది.

**ముఖ్యమైన స్టాపింగ్స్:** ఏపీ. తెలంగాణలోని విజయవాడ, గుంటూరు, మార్కాపురం రోడ్, నంద్యాల, ధోన్, గూటి, అనంతపురం, ధర్మవరం స్టేషన్లలో ఈ రైలు ఆగుతుంది.

# సీనియర్ జర్నలిస్ట్ గుడిమె బాల స్వామికి “నంది”అవార్డు

అవార్డుల కంటే “అక్షరమే” నా ఆయుధం : గుడిమె బాలస్వామి

**పోరుమామిళ్ల,జూన్29.అక్షర టైమ్స్:-** నిరంతరం ప్రజాసమస్యలపైగళమె త్తుతూ, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను తన కలం ద్వారా ఎండగడుతున్న కడపజిల్లా'జ్యోతి' దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ గుడిమె బాలస్వామికిఅరుదైన,అత్యున్నత గౌరవందక్కింది.జర్నలిజంరంగంలో ఆయన చేసిన విశేష కృషికి,నిస్వార్థసేవలకుగానుజాతీయస్థాయిలో 'ఉత్తమ జర్నలిస్ట్' విభాగం లో ఆయన ప్రతిష్టాత్మకమైనపురస్కారాన్నిజాతీయస్థాయిస్వర్ణనందిఅవార్డుకైవసంచేసుకున్నారు.ఒకప్రాంతీయపత్రికలో,అందులోనూ ఒక జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తూ మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఎండి శిరీషారెడ్డి, సినీ హీరోలు,డైరెక్టర్ లు ప్రసన్న కుమార్,దన ధన్ రాజ్, శివ ప్రసాద్ చేతులమీదుగాజాతీయస్థాయి లో అవార్డును అందుకున్నారు. ఇది కడపజిల్లాతో పాటు యావత్ తెలుగు పాత్రికేయలోకానికేగర్వకారణంగానిలిచింది.





**సామాన్యుడి పక్షాన నిలిచిన కలం:**

జర్నలిజం వృత్తినికేవలంఒకఉద్యో గంగా కాకుండా,ఒకసామాజికబాధ్యతగాస్వీకరించారుబాలస్వామి. దశాబ్దాలుగా జర్న లిజం వృత్తి లో నిబద్ధతతో పనిచేస్తూ, తనకలం ద్వారా ఎంతో మందికిన్యాయం చేకూర్చారు.కడపజిల్లాలోనిశ్రీ అవధూత కాశినాయన మండలం అమగంపల్లె అనే మారుమూల పల్లెలోపుట్ట పెరిగిజిల్లాస్టాఫ్ రిపో ర్టర్ వరకుఎదిగారు.ప్రతిసమస్యను వెలుగులోకి తీసుకురావడంలోముందు వరుసలోనిలుస్తారు. కేవలంవార్తలు రాయడమే కాకుండా, ఆ వార్త వెనుక ఉన్న వాస్తవాలను, సామాన్యుడి ఆవేదనను అధికారు ల దృష్టికి తీసుకెళ్లడంలో ఆయ న శైలి అద్వితీయం.

**'జ్యోతి' దినపత్రికలో సుదీర్ఘ ప్రస్థానం:**

'జ్యోతి' దినపత్రిక కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌గా బాలస్వామి ప్రస్థానం ఎందరో యువజర్నలిస్టులకుఆదర్శం. ఒకవైపు పాలకులలోపాలనుధైర్యంగాఎత్తిచూపుతూనే,మరోవైపు ప్రభుత్వ సంక్షేమ పథ కాలుక్షేత్రస్థాయిలోఅర్హులకుచేరుతున్నాయా లేదా అన్న దానిపై ఆయనఎన్నో విశ్లేషణాత్మకకథనాలురాశారు.రాయలసీమ వెనుకబాటుతనం, రైతుల కష్టాలు, నీటిసమస్యలు,సామాజికఅసమానతలు వంటి సున్నితమైన అంశాలపై ఆయ న రాసిన పరిశోధనాత్మక కథనాలు ప్రభు త్వాల్లో సైతం చలనం తీసుకు వచ్చాయి.

**అవార్డుల కంటే అక్షరమే నా ఆయుధం: గుడిమెబాలస్వామి**

జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు సాధారణంగా జాతీయ స్థాయిపురస్కా రాలు మెట్రో నగరాలకు చెంది న ఆంగ్ల లేదా జాతీయ మీడియా ప్రతినిధులకు దక్కుతుంటాయి అన్న అపోహను గుడిమె బాలస్వామి పటాపంచలు చేశారు. గ్రామీణజర్నలిజంలో ఉన్నశక్తిని, వాస్తవాలను నిర్భయంగాచెప్పే తెగువనుజాతీయ స్థాయి జ్యూరీ సభ్యులుప్రత్యేకంగాగుర్తిం చారు.సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికోసంఆయనచేసినరిపోర్టింగ్,తీసు కువచ్చిన సామాజిక మార్పును ప్రశంసిస్తూ జాతీయ స్థాయిలో ఈ “ఉత్తమజర్నలిస్ట్-నందిఅవార్డు”ను ప్రకటించారు.

**ప్రశంసల వెల్లువ:**

బాలస్వామికి జాతీయ అవార్డు రావడం పట్లఉమ్మడికడపజిల్లావ్యాప్తంగాహర్షాతిరేకాలువ్యక్తమవుతున్నాయి.

**రాజకీయ ప్రముఖులు:**

కడపజిల్లాజిల్లాకు చెందిన ప్రజాప్రతినిధు లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆయనకు ఫోన్ చేసి ప్రత్యేకంగాశుభా కాంక్షలు తెలియ జేశారు.

**ప్రజా సంఘాలు:**

ఎన్నో ఏళ్లుగా ప్రజా పక్షం వహించిన రిపోర్టర్‌కు తగిన గుర్తింపు లభించిందని రైతు సంఘాలు, విద్యార్థి సంఘాల నేత లు హర్షం వ్యక్తం చేశారు.

**పాత్రికేయ సంఘాలు:**

తోటి పాత్రికేయ మిత్రులు, కడప ప్రెస్ క్లబ్ సభ్యులు ఈ అవార్డు తమ అందరికీ దక్కినగౌరవంగాభావిస్తూఆనందంవ్యక్తం చేశారు.

**'జ్యోతి' యాజమాన్యం:**

తమ సంస్థలో పనిచేస్తున్న ఒక డైనమిక్ రిపోర్టర్‌కు జాతీయస్థాయి అవార్డు రావ దం పట్ల 'జ్యోతి' యాజమాన్యం ప్రత్యేకంగాఅభినందించింది.

**నా కలం పేదల పక్షమే - గుడిమె బాలస్వామి స్పందన:**

అవార్డు అందుకున్నఅనంతరం గుడిమె బాలస్వామి 'జ్యోతి'తో మాట్లాడుతూ తనఆనందాన్నిపంచుకున్నారు.”ఈజాతీయస్థాయి అవార్డు రావడం సంతోషంగా ఉంది,కానీఇదినాబాధ్యతనుమరింత పెంచింది.నాకలంఎప్పుడూపేదలు,అణగారినవర్గాలు,బాధితులపక్షానే నిలబడుతుంది.నాలోస్ఫూ ర్తిని నింపి, స్వేచ్ఛగా వార్తలు రాసే అవకాశంకల్పించిన'జ్యోతి' దినపత్రిక యాజమాన్యానికి,నన్ను ఎంతగానో ప్రోత్సహించిన కడపజిల్లాప్రజలకు, తోటిజర్నలిస్టుమిత్రులకుఈపురస్కారాన్నిఅంకితం చేస్తున్నాను” అని ఆయన ఉద్వేగంగాపేర్కొన్నారు.నిజాయితీ, నిర్భీతి, నిబద్ధత కలగలిపినజర్న లిజానికి మారుపేరుగా నిలిచిన గుడిమె బాలస్వామికి ఈ అవార్డు దక్కడం,వృత్తి పట్ల ఆయనకున్న అంకితభావానికి దక్కిన నిజమైన బహుమతి. ఆయన కలం నుండి మరిన్ని ప్రజాహిత కథనాలు జాలు వారాలనికడపజిల్లాప్రజలుఆకాంక్షి స్తున్నారు.

# ఆభరణాల ఎగుమతులు డౌన్..

## మార్చిలో 35 శాతం తగ్గిన జెమ్స్, జ్యువెల్లరీ ఎక్స్‌పోర్ట్స్




ముంబై, ఏప్రిల్ 14 : దేశీయ ఆభరణాల ఎగుమతులకు యుద్ధం సెగ గట్టిగానే తగిలింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా దేశీయ జెమ్స్ అండ్ జ్యువెల్లరీ ఎగుమతులు 35 శాతం తగ్గుముఖం పట్టాయి. మార్చి నెలలో 27,717.40 మిలియన్ డాలర్లకు(రూ.2,44,827.26 కోట్లు) పరిమితమయ్యాయని ఇండస్ట్రీ బాడీ జీజేఈపీసీ తాజాగా వెల్లడించింది. కిందటేడాది ఇదే నెలలో 28,669.53 మిలియన్ డాలర్లు(రూ.2,42,559.39 కోట్లు)గా నమోదయ్యాయని జెమ్ అండ్ జ్యువెల్లరీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్(జీజేఈపీసీ) విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ప్రస్తుతం తగ్గుముఖం పట్టిన ఎగుమతులు వచ్చే రెండు నుంచి మూడు నెలల వరకు కోలుకునే అవకాశాలు లేవని, ప్రస్తుతం నెలకొన్న రాజకీయ అస్థిరత పరిస్థితులు దీర్ఘకాలికంగా కొనసాగితే ఎగుమతులు ఇప్పట్లో పుంజుకునే అవకాశాలు లేవని జీజేఈపీసీ వర్గాలు వెల్లడించాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు సద్దుమణిగిన తర్వాతనే ఆభరణాల ఎగుమతులు పెరుగనున్నాయన్నారు. మరోవైపు, కట్ అండ్ పాలిష్ డైమండ్ల ఎగుమతులు కూడా 27.48 శాతం తగ్గి 838.75 మిలియన్ డాలర్లకు(రూ.7,798.82 కోట్లు) తగ్గాయి. క్రితం ఏడాది ఇదే నెలలో 1,156.60 మిలియన్ డాలర్లు(రూ.10,002.52 కోట్లు)గా నమోదయ్యాయి. 2025-26లో కట్ అండ్ పాలిష్ డైమండ్ల ఎగుమతులు 8.52 శాతం తగ్గి 12,159.83 మిలియన్ డాలర్లు(రూ.1,07,461.34 కోట్లు)గా నమోదయ్యాయి. గడిచిన ఆర్థిక సంవత్సరంలో 11,364.32 మిలియన్ డాలర్లు(రూ.1,00,277.64 కోట్లు) విలువైన బంగారు ఆభరణాలు ఎగుమతి అయ్యాయి. అంతక్రితం ఏడాది అయిన 11,367.42 మిలియన్ డాలర్ల(రూ.96,254.5 కోట్లు)తో పోలిస్తే తగ్గాయి. వెండి ఆభరణాల ఎగుమతులు ఏడాది ప్రాతిపదికన 52.21 శాతం ఎగబాకి 1,467.47 మిలియన్ డాలర్లకు(రూ.13,013.54 కోట్లు)కు చేరాయి. అంతక్రితం ఏడాది ఇది 964.10 మిలియన్ డాలర్లు(రూ.8,135.78 కోట్లు)గా ఉన్నాయి.'పశ్చిమాసియాలో

# నమ్మకమైన నేస్తం పటిష్టమైన బంధం..

## రక్షణ, ఇంధన రంగాల్లో భారత్-రష్యా నూతన అధ్యాయం..!



మారుతున్న ప్రపంచ రాజకీయ ముఖచిత్రంలో భారత్-రష్యా సంబంధాలు కేవలం చారిత్రక బంధం మాత్రమే కాదు, అవి కాలపరీక్షకు నిలబడిన ధృడమైన భాగస్వామ్యమని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ స్పష్టం చేశారు. ఇటీవల ఆయన ప్రముఖ మీడియాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో రక్షణ, ఇంధనం, వాణిజ్యం, దౌత్యపరమైన అంశాలపై ఆసక్తికర విషయాలను వెల్లడించారు. మారుతున్న ప్రపంచ రాజకీయ ముఖచిత్రంలో భారత్-రష్యా సంబంధాలు కేవలం చారిత్రక బంధం మాత్రమే కాదు, అవి కాలపరీక్షకు నిలబడిన ధృడమైన భాగస్వామ్యమని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ స్పష్టం చేశారు. ఇటీవల ఆయన ప్రముఖ మీడియాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో రక్షణ, ఇంధనం, వాణిజ్యం, దౌత్యపరమైన అంశాలపై ఆసక్తికర విషయాలను వెల్లడించారు. 2026 సెప్టెంబర్‌లో భారతదేశంలో జరగనున్న బ్రిక్స్ (దీ=×జూ) సదస్సుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హాజరవుతారని అలీపోవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రష్యా పర్యటన విజయవంతమైన నేపథ్యంలో, ఇప్పుడు పుతిన్ భారత్ పర్యటన కోసం ఇరు దేశాల ఉన్నత స్థాయి అధికారులు చర్చలు జరుపుతున్నారు. ప్రపంచ వేదికపై భారతదేశం పోషిస్తున్న నిర్ణయాత్మక పాత్రకు రష్యా పూర్తి మద్దతు ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు.రక్షణ రంగంలో ఇరు దేశాల మధ్య సహకారం కొత్త పుంతలు తొక్కుతోందని అలీపోవ్ తెలిపారు. మిగిలిన ఎస్-400 క్షిపణి వ్యవస్థను భారత్ త్వరలోనే అందుకోనున్నట్లు ఆయన తెలిపారు. మేక్ ఇన్ ఇండియా సత్తాతో ముడిపడిన బ్రహ్మోస్ క్షిపణులు, ఏకే-203 రైఫిల్‌ల తయారీని రష్యా-భారత్ విజయగాథలుగా ఆయన అభివర్ణించారు. అత్యాధునిక ఎస్‌యు-57 యుద్ధ విమానాలపై భారత్ ఆసక్తి కనబరిచిందని, అయితే భద్రతా కారణాల దృష్ట్యా రక్షణ ఒప్పందాల పూర్తి వివరాలను గోప్యంగా ఉంచుతున్నట్లు అలీపోవ్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, భారత్‌కు రష్యా ఒక నమ్మకమైన ఇంధన భాగస్వామిగా కొనసాగుతోందన్నారు. ముడి చమురు, ఎల్‌పిజి సరఫరాలను రష్యా నిరంతరం కొనసాగిస్తుందని రాయబారి అలీపోవ్ హామీ ఇచ్చారు. “భారత్-రష్యా మధ్య 100 బిలియన్ డాలర్ల వాణిజ్య లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాము. ఇది కొంచెం కష్టమైనా, ఖచ్చితంగా సాధించదగినదే.” అని డెనిస్ అలిపోవ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం చమురు కొనుగోళ్ల వల్ల వాణిజ్యం రష్యా వైపు మొగ్గు చూపుతోంది. దీనిని సమతుల్యం చేయడానికి వ్యవసాయ ఉత్పత్తులు, యంత్రాల ఎగుమతులను పెంచాలని భారత్‌ను రష్యా కోరుతోంది. ముఖ్యంగా, 95 శాతం వాణిజ్య లావాదేవీలు సొంత కరెన్సీల్లోనే జరుగుతుండటం వల్ల అమెరికా ఆంక్షల ప్రభావం గణనీయంగా తగ్గిందని ఆయన పేర్కొన్నారు. పశ్చిమ ఆసియాలో ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న ఉద్రిక్తతలపై అలీపోవ్ స్పందిస్తూ, అమెరికా ఇజ్రాయెల్ దాడులను ఖండించారు.